www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 9 డిసెంబరు 2022

5

పశ్చిమ గోదావరి

'నాడు - నేడు' సిమెంట్ వృథా చేస్తే చర్యలు : కలెక్టర్

భీమవరం:'నాడు-నేడు' పనులకు వినియోగించే సిమెంట్‌ను వృథా చేస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులను హెచ్చరించారు. గురువారం అమరావతి నుండి పాఠశాల విద్యా కమిషనర్ ఎస్.సురేష్ కుమార్, ఎస్-ఎస్‌వై రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.వెట్రిసెల్వి సంయుక్తంగా మన బడి, నాడు-నేడు ఫేజ్-2 పనులపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి కలెక్టర్ ప్రశాంతి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడారు. సిమెంట్‌ను ఎట్టి పరిస్థితుల్లో వృథా కావడానికి వీల్లేదని, అలా జరిగితే సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవడంతో పాటు నష్టాన్ని వారి నుండి రికవరీ చేస్తామని హెచ్చరించారు. ఈ కాన్ఫరెన్స్‌లో జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్‌వి.రమణ, ఎస్ఎస్‌వై పిఒ పి.శ్యామ్‌సుందర్, జిల్లా పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారి కెఎస్ఎస్.శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ ఎఎస్ఎ రామస్వామి పాల్గొన్నారు.

ఉత్సాహభరితం.. ఉత్తేజపూరితం

అట్టహాసంగా వ్యకాస రాష్ట్ర మహాసభ ప్రారంభం

మార్కెట్ యార్డ్ నుంచి బస్టాండ్ వరకూ భారీ ప్రదర్శన

వేలాది మంది జనం నినాదాలతో మార్మోగిన జంగారెడ్డిగూడెం

నేతల ప్రసంగాలతో సభికుల్లో నూతనోత్సాహం

జగన్, చంద్రబాబు పేదల భూములపై నోరుమెదపరు

జాతీయ అధ్యక్షులు విజయ రాఘవన్

మోడీ ఆదేశిస్తే జగన్ అమలు

జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్

బృందాకరత్

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి/జంగారెడ్డిగూడెం/టి.నరసాపురం

వ్యవసాయ కార్మిక సంఘం 29వ రాష్ట్ర మహాసభ గురువారం ఏజెన్సీ ముఖద్వారం జంగారెడ్డిగూడెంలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. మధ్యాహ్నం రెండు గంటలకు మార్కెట్ యార్డ్ నుంచి బస్టాండ్ వరకూ భారీ ప్రదర్శన సాగింది. ఈ ప్రదర్శనలో గిరిజనోద్యమ నేత జాతీయ నాయకురాలు బృందాకరత్, వ్యవసాయ కార్మికసంఘం అఖిల భారత అధ్యక్షులు ఎ.విజయరాఘవన్, జాతీయ కార్యదర్శి బి.వెంకట్, రూరల వ్యవసాయ కార్మిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ చందన్, పిడిఎఫ్ ఎంఎల్‌సిలు ఇళ్ల వెంకటేశ్వరరావు, షేక్ సాబ్జీ, వ్యవసాయ కార్మిక సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, పూర్వపు రాష్ట్ర కార్యదర్శి మంతెన సీతారాం, ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి ఎ.రవి, వ్యకాస జిల్లా కార్యదర్శి పివి.రామకృష్ణ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్.లింగరాజు, డిఎన్‌విడి.ప్రసాద్, వ్యకాస నేతలు తామా ముత్యాలమ్మ, ఎం.జీవరత్నం, గిరిజన సంఘం జిల్లా నేత తెల్లం రామకృష్ణతోపాటు, పలవురు నేతలు, వేలాది మంది జనం పాల్గొన్నారు. ఈ ప్రదర్శనలో అంతా ఎర్రజెండాలు చేతబూనడంతో జంగారెడ్డిగూడెం ప్రాంతమంతా అరుణారుణమైంది. వేలాది మంది నినాదాలతో పట్టణమంతా మార్మోగింది. బస్టాండ్ సమీపంలో కుంజా బొజ్జి, సున్నం రాజయ్య స్మారక ప్రాంగణంలో నిర్వహించిన బహిరంగ సభకు వేలాది మంది వ్యవసాయ కూలీలు, గిరిజనులు విచ్చేశారు. తొలుత నెల్లూరు జిల్లా అలగానిపాడు నుంచి తీసుకొచ్చిన అమరవీరుల జ్యోతిని బృందాకరత్‌కు, ఎర్రకాల్వ మిగులు భూముల పోరాట నేతలు తీసుకొచ్చిన జ్యోతిని విజయ రాఘవన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య వ్యక్త బృందాకరత్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలు, వ్యవసాయ కార్మికుల పట్ల వ్యవహరిస్తున్న తీరుపై తీవ్ర విమర్శలు గుప్పించారు. అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ అధ్యక్షులు విజయ రాఘవన్ మాట్లాడుతూ చంద్రబాబు అమరావతి అని, జగన్ మూడు రాజధానులు అని అనడం తప్ప పేదల భూముల గురించి ఇరువురు మాట్లాడరని విమర్శించారు. వాస్తవ పరిస్థితులను పరిశీలిస్తే పేదల జీవితాలు దుర్భరంగా మారుతున్నాయని, భూములు లేని పేదలు అధిక సంఖ్యలో ఉన్నారని చెప్పారు. దేశంలో 60 శాతం జనాభాకు భూమి లేదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారికి భూమిచ్చేందుకు సహకరించడం లేదని అన్నారు. మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నీరుగారుస్తోందన్నారు. రైతులు, కార్మికులు అంతా కలిసి పోరాడితేనే సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు.



మాట్లాడుతున్న విజయరాఘవన్

ఎరుపెక్కిన పోరాటాల పురిటిగడ్డ జంగారెడ్డిగూడెం

పోరాటాల పురిటి గడ్డ, ఏజెన్సీ ముఖ ద్వారం జంగారెడ్డిగూడెం ఎర్రజెండాలతో ఎరుపెక్కింది. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం 29వ రాష్ట్ర మహాసభల సందర్భంగా ఏర్పాటుచేసిన భారీ ర్యాలీ మహాప్రదర్శనలో వ్యవసాయ కార్మికులు భూమి పంచాలి, కూలి పెంచాలి నినాదాలతో కదం తొక్కారు. ప్రదర్శనలో ముందు భాగాన గిరిజన సాంస్కృతిక నత్యాలైన రేల డాన్సులు, డోలు వాయిద్యాలు, డప్పుల దరువులు, జానపద నత్యాలతో ప్రదర్శన ఉత్సాహభరితంగా సాగింది. అలాగే మతసామరస్యం చాటుతూ హిందూ ముస్లిం క్రిస్టియన్ వేషధారణలు, వ్యవసాయ పనిముట్ల, కూలీల వేషధారణలతో అలరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ట్రాక్టర్ పై ఏర్పాటు చేసిన భలే మంచి చౌక బేరం శకటాలు వ్యంగ్య అస్త్ర ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి తరలొచ్చిన వ్యవసాయ కార్మికులు ఎర్రజెండాలు చేత పట్టి పెరిగేధరలకు హద్దు లేదు ఏలే వాడికి బుద్ధి లేదు, పేదలకు భూములు పంచేవరకు పోరాడుతాం, దున్నే వానికి వారికి భూమి పంచాలి, ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి, పని దినాలు 200 రోజులకు పెంచాలి, కనీస వేతనం 600 ఇవ్వాలి, జగనన్న నవరత్నాల్లో భూపంపిణీ చేర్చాలి, కేరళ తరహాలో నిత్యావసర వస్తువులు ఇవ్వాలి, ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టంగా అమలు చేయాలి, మతం పేరుతో మారణ హోమం చేయొద్దు, ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలి అంటూ చేసిన నినాదాలతో పట్టణం హోరెత్తింది.

అడవిని కార్పొరేట్లకు కట్టబెడుతున్న పాలకులు

గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు

కేంద్రంలో కార్మిక వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న బిజెపికి వైసిపి ఎంపీలు వంతపాడుతూ ఆదివాసీల అడవిని కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు అన్నారు. అనంతరం భూమి పంచాలని పోరాడుతున్న జానపద గీతం పాడుతూ కళాకారులతో కలిసి నృత్యం చేశారు.

మోడీ ఆదేశిస్తే జగన్ అమలు

అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ మాట్లాడుతూ మోడీ ఆదేశిస్తే జగన్ ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నారన్నారు. ఎపి, తెలంగాణాల్లో బిజెపిని ఓడించేందుకు ఈ మహాసభలో చర్చిస్తామన్నారు. ఏజెన్సీలో భూములను అదానికి అప్పగిస్తున్నారన్నారు. అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో పోరాటం సాగించాలన్నారు. పెన్షన్, పెళ్లికానుక ఇస్తే జీవితాలు మారవని, భూములు గురించి మాట్లాడాలని అన్నారు. 15 ఏళ్ల క్రితం 250 ఉన్న డిఎపి బస్తా ధర ఇప్పుడెంత అని ప్రశ్నించారు. పెట్రోలు, డీజిల్ ధరలు ఎంత పెరిగాయో చూడాలన్నారు. కాంగ్రెస్‌కు పట్టిన గతే జగన్‌కూ పడుతుందన్నారు. జంగారెడ్డిగూడెంలో బిజెపి, కాంగ్రెస్, టిడిపి ఏఒక్కరూ పోరాటాలు చేయలేదని, ఎర్రకాల్వ భూములు 11 వందల ఎకరాలను సంఘం ఆధ్వర్యాన సాగు చేయిస్తున్నామని తెలిపారు. ఓట్లు, సీట్లు రావొచ్చు, పోవొచ్చని, నిర్వాసితులకు ఎర్ర జెండా అండగా నిలుస్తుందన్నారు.

కార్మికులకు ఎర్రజెండా అండ

ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎస్‌కె.సాబ్జీ

సంపద సృష్టించేది కార్మికులైతే దోచుకునేది పాలకులు అని ఉపాధ్యాయ ఎంఎల్‌సి షేక్ సాబ్జీ అన్నారు. 18 వేల కోట్ల ఆస్తిపరుడైన అదానికి మోడీ ప్రభుత్వం రూ.12 లక్షల కోట్లు కార్మిక సంపదను దోచిపెట్టిందన్నారు. పోలవరం ప్రాజెక్టు ముంపు ప్రాంతాల్లో మాధవరం, బెస్తగూడెం, ఎల్లప్పగుడెం, కౌండిన్యముక్తి గ్రామాలను చేర్చాలన్నారు. ఈ గ్రామాల్లో తొమ్మిది అడుగుల లోతు వరద నీరు ప్రవహించిందన్నారు. నేడు రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక పేదల సమస్యలపై హక్కుల కోసం పోరాటం చేస్తున్నామని అన్నారు.

బృందా కరత్‌కు ముస్లిం మహిళల సన్మానం

మాజీ ఎంపీ, గిరిజనోద్యమ జాతీయ నాయకురాలు బృందాకరత్‌ను స్థానిక ముస్లిం మహిళలు శాలువాతో ఘనంగా సన్మానించారు. బహిరంగ సభ వేదికపై బందాకరత్‌ను పట్టణ ముస్లిం సోదరులు, సోదరీమణులు కలిసి కృతజ్ఞతాభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు షేక్ ముస్తఫా మాట్లాడుతూ భారతదేశంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ముస్లిములు, క్రైస్తవులపై దాడులు ఎక్కువయ్యాయని అన్నారు. దాడులు జరిగిన ప్రతిసారీ ఎర్రజెండా సోదరులు మైనార్టీ సోదరులకు అండగా నిలిచారన్నారు. ఎర్రజెండా సోదరుల అండదండలు ఉండబట్టే భారతదేశంలో ముస్లిం క్రైస్తవులు ధైర్యంగా బతకగలుగుతున్నారన్నారు. ఎన్అర్‌సి, సిఎఎ, హిజాబ్ వంటి ప్రతి విషయంలోనూ ఎర్రజెండా సోదరులు అండగా నిలబడుతున్నారన్నారు. ఢిల్లీలో బుల్డోజర్లతో ముస్లింల ఇళ్లు కూలుస్తున్నప్పుడు బందాకరత్ ధైర్యంగా బుల్డోడోజర్లకు ఎదురు నిలిచి ఇల్లు కూల్చివేతను వ్యతిరేకించారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా బందాకరత్‌కు ముస్లిం మహిళలు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ముస్లిం మహిళలు పాల్గొన్నారు.

పేదలకు భూ పంపిణీ చేయాలి

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు

పేదలకు భూపంపిణీ చేస్తేనే పేదరికం నిర్మూలించబడుతుందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు అన్నారు. 1946-51 వరకు తెలంగాణలో మూడు వేల గ్రామాల్లో 10 లక్షల మందికి భూములు పంచిన చరిత్ర ఎర్ర జెండాకు ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 195 సంఘాలను ఐక్యం చేసిన భూపోరాటంలో ఏడుగురు అమరులై భూములు సాధించుకున్నామన్నారు. 2023 జనవరి తరువాత పేదల భూములను స్వాధీనం చేసుకున్న భూస్వాముల నుండి ఎర్రజెండా సాక్షిగా తిరిగి స్వాధీనం చేసుకుంటామన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసే కుట్ర చేస్తుందన్నారు. బిజెపిని లేకుండా చేయడానికి కార్మికులు కంకణబద్ధులై ఉన్నారని తెలిపారు.

ఎస్‌కె.సాబ్జీ

ఐ.వెంకటేశ్వరరావు

బి.వెంకట్

వి.వెంకటేశ్వర్లు

ర్యాలీలో గిరిజనుల నృత్య ప్రదర్శన



బృందాకరత్‌ను సన్మానిస్తున్న ముస్లిం మహిళలు

రక్తహీనత సమస్య తలెత్తకుండా చర్యలు

జిల్లా కలెక్టర్ ప్రశాంతి

ప్రజాశక్తి - భీమవరం

ప్రభుత్వ వసతి గృహాల్లో ఉంటున్న ఏ విద్యార్థీ రక్తహీనత సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రశాంతి అన్నారు. అమరావతి నుండి గురువారం రాష్ట్ర డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ సిఇఒ జిఎస్ఆర్‌కెఆర్.విజయ్‌కుమార్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వివిధ అంశాలపై సమీక్షించారు. స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడారు. వసతి గృహాల్లో నివసిస్తున్న విద్యార్థులకు మూడు పూటలా పౌష్టికాహారం అందిస్తామని, రక్తహీనత తలెత్తకూడదన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి వసతి గృహాల్లోని విద్యార్థులకు ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో రక్త పరీక్షలు చేయించాలని సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఇన్‌ఛార్జి డిఆర్‌ఒ దాసిరాజు, సిపిఒ కె.శ్రీనివాసరావు, డిఇఒ ఆర్‌వి.రమణ, జిల్లా అభివృద్ధి అధికారి అప్పారావు, ఎస్‌సి, ఎస్‌టి, బిసి శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సిఐటియు రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలి

తణుకురూరల్:ఉద్యోగ, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తున్న సిఐటియు రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి పివి.ప్రతాప్ విజ్ఞప్తి చేశారు. గురువారం తణుకు పట్టణంలో ప్రతీ షాపు నుండి విరాళాల సేకరణ సిఐటియు నిర్వహించింది. రాష్ట్ర మహాసభకు దాతలు సహకరించాలని, ప్రభుత్వరంగ ప్రయివేటీకరణ ఆపాలని, లేబర్ కోడ్‌లు రద్దు చేసి పాత కార్మిక చట్టాలు అమలు చేయాలని, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, పెరుగుతున్న ధరలు తగ్గించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షురాలు ఎ.అజయకుమారి, ప్రతాప్ మాట్లాడుతూ.. సిఐటియు 16వ రాష్ట్ర మహాసభ పశ్చిమగోదావరి జిల్లాలో మొట్టమొదటిసారిగా జరుగుతున్నాయన్నారు. గడిచిన మూడేళ్ల ఉద్యమాలను సమీక్షించి, భవిష్యత్‌లో పోరాటాల కార్యాచరణ మహాసభలో రూపొందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్షులు నీలాపు ఆదినారాయణబాబు, గార రంగారావు, కె.నాగరత్నం, సింగులూరి సత్యనారాయణ, కేశవ, మందులయ్య, తూరుగోపు వెంకటేశ్వరరావు, వీర్రాజు పాల్గొన్నారు.

యుటిఎఫ్ ముద్రించిన
పదో తరగతి మోడల్ టెస్ట్ పేపర్ల ఆవిష్కరణ

భీమవరం :యుటిఎఫ్ ముద్రించిన పదో తరగతి మోడల్ టెస్ట్ పేపర్లను యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి.గోపిమూర్తి హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో రాజీలేని పోరాటం చేస్తూనే సామాజిక స్పృహ కలిగిన సంఘంగా యుటిఎఫ్ అనేక సామాజిక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. దీనిలో భాగంగా సి, డి గ్రేడుల విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు ఉపయోగపడే విధంగా పదో తరగతి మోడల్ పేపర్లను ముద్రించినట్లు తెలిపారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభం

రాష్ట్రం నలుమూలల నుంచి హాజరైన క్రీడాకారులు - ఆకట్టుకున్న మార్చ్‌ఫాస్ట్ - క్రీడాకారుల భారీ ప్రదర్శన

ప్రజాశక్తి - పాలకోడేరు

పాలకోడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏడో రాష్ట్రస్థాయి పురుషుల, మహిళల వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు గురువారం సాయంత్రం వైభవంగా ప్రారంభమయ్యాయి. జిల్లా వాలీబాల్ అసోసియేషన్, జిఎన్ఆర్, ఎస్ఎసి, ఎఎస్ఆర్ వాలీబాల్ క్లబ్, పాలకోడేరు గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీలకు రాష్ట్ర నలుమూలల నుంచి వందలాదిమంది క్రీడాకారులు పాల్గొన్నారు. క్రీడలను శాసన మండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు క్రీడాజ్యోతిని వెలిగించి ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన చేసి వాలీబాల్ క్రీడాకారుడు కీర్తశేషులు నారాయణరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మోషన్ రాజు మాట్లాడారు మనిషి అవసరం ఉంటే వాడుకుని వదిలేసే సమాజంలో వాలీబాల్ క్రీడాకారుడు నారాయణ రాజు కృషికి గుర్తింపుగా వాలీబాల్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడాకారులంతా నారాయణరాజును స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు. ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు మాట్లాడుతూ పాలకోడేరులో ఈ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. నారాయణ రాజు జ్ఞాపకార్థం పలు కార్యక్రమాలు చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. నరసాపురం మాజీ ఎంపీ కనుమూరి బాపిరాజు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఏదైనా స్ఫూర్తిగా తీసుకుని ప్రతిభ చాటాలని పేర్కొన్నారు. డిసిసిబి ఛైర్మన్ పివిఎల్.నరసింహారాజు మాట్లాడుతూ నారాయణరాజును స్ఫూర్తిగా తీసుకుని క్రీడాకారులంతా గ్రామానికి విచ్చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పరిషత్ అధ్యక్షులు భూపతి రాజు సత్యనారాయణ రాజు (చంటి రాజు), సర్పంచి ఇంజేటి మరియమ్మ, రాష్ట్ర అటవీ శాఖ డైరెక్టర్ మంతెన యోగేంద్ర కుమార్ బాబు, ఉప సర్పంచి దెందుకూరి వెంకటరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేష్ బాబు, గ్రామ ప్రముఖులు కోటేశ్వరరాజు, కొత్తపల్లి కాశీ విశ్వనాథరాజు, గాదిరాజు రాంబాబు, దాట్ల బాబు, వివి.సుబ్బరాజు, జిఎస్.వర్మ, డి.రంగరాజు, బాలకృష్ణరాజు, వినోద్ రాజు, చేకూరి రాజా నరేంద్ర రాజు, వంశీకృష్ణంరాజు, శ్రీనివాసరాజు, వాలీబాల్ అసోసియేషన్ సభ్యులు, ఆ పాఠశాలల పిఇటిలు, వాలీబాల్ కోచ్‌లు పాల్గొన్నారు.

ఈ పోటీలు నేపథ్యంలో గ్రామంలో క్రీడాకారులు భారీ ర్యాలీ నిర్వహించారు. నారాయణరాజు మెమోరియల్ వద్ద మాజీ ఎంపీ కనుమూరి బాపిరాజు, డిసిసిబి ఛైర్మన్ పివిఎల్.నరసింహారాజు, ఎంపిపి చంటి రాజు, నారాయణ రాజు కుమారుడు పవన్ కుమార్ రాజు, కుటుంబ సభ్యులు నారాయణ రాజు సమాధి వద్ద పూలమాల లేసి శ్రద్ధాంజలి ఘటించారు. అక్కడ బాపిరాజు, నరసింహరాజు క్రీడాజ్యోతిని వెలిగించి ర్యాలిని ప్రారంభించారు. ఈ ర్యాలీ గోస్తని గట్టు వెంబడి రావిచెట్టు సెంటర్ మీదుగా జెడ్‌పి ఉన్నత పాఠశాల వరకు సాగింది.

హాజరైన ప్రతినిధులు

ఆకట్టుకున్న మార్చ్ ఫాస్ట్, సాంసకృతి కార్యక్రమాలు

క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన మార్చ్‌ఫాస్ట్, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. 13 జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు రంగురంగుల జెండాతో ప్రముఖులకు క్రీడావందనం చేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వివిధ వేషాధారణలతో నృత్యాలు, దేశభక్తి గేయాలు అందరినీ ఆకట్టుకున్నాయి.



నారాయణరాజు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రముఖులు

ఈ సందర్భంగా నారాయణరాజు కుమారుడు, క్రీడల ఆర్గనైజర్ అసిస్టెంట్ కార్యదర్శి పవన్ కుమార్ రాజు మాట్లాడుతూ పాలకోడేరులో వాలీబాల్‌కు నాన్నగారు మంచి గుర్తింపు తెచ్చారని, ఆయన ఆశయాన్ని ముందుకు తీసుకెళ్తానన్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు హాజరైన రాజకీయ ప్రముఖులకు, జిల్లాల క్రీడాకారులకు, క్రీడలకు సహకరించిన ప్రతి ఒక్కరికీ రుణపడి ఉన్నానని చెప్పారు.

హోరాహోరీగా పోటీలు

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు మొదటి రోజు హోరాహోరీగా సాగాయి. వివిధ జిల్లాల నుంచి వచ్చిన నాలుగు పురుషుల, నాలుగు మహిళల జట్లు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. పురుషుల జట్లులో ప్రకాశం జిల్లా, విజయనగరం, చిత్తూరు, విశాఖపట్నం జిల్లాలు విజయం సాధించాయి. మహిళా జట్లలో వైఎస్ఆర్ కడప జిల్లా, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, గుంటూరు జిల్లాల జట్లు విజయం సాధించాయి.

ప్రతి ఒక్కరూ వ్యాయామం చేయాలి

ప్రజాశక్తి – తాడేపల్లిగూడెం

ప్రతి ఒక్కరూ వ్యాయామం క్రమం తప్పకుండా చేస్తే షుగర్ వ్యాధిని అరికట్టవచ్చని పేరిచర్ల ఫౌండేషన్ ఛైర్మన్ లయన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు అన్నారు. గురువారం ఆయన స్థానిక కొబ్బరి తోటలో ఉచిత షుగర్ నిర్ధారణ శిబిరం నిర్వహించారు. డైమండ్స్ లయన్స్ క్లబ్ డైరెక్టర్ లయన్ మునగాల జితేంద్ర కుమార్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు లయన్ కోనా హనుమాన్ సహకారంతో శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కోనా హనుమాన్ మాట్లాడుతూ షుగర్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వశిష్ట లియో క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు మాధురి, సంపత్, ఆదిత్య హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

వసతి గృహంలో మందు పిచికారీ చేస్తున్న వైద్య సిబ్బంది

హాస్టల్ పరిసరాల్లో క్రిమిసంహారక మందు పిచికారీ

ప్రజాశక్తి – పెనుమంట్ర

విద్యార్థులు అనారోగ్యం బారిన పడకుండా హాస్టల్ పరిసరాల్లో క్రిమిసంహారక మందు పిచికారీ చేసినట్లు పోలమూరు ఎస్‌డబ్ల్యు బాలుర వసతి గృహ వెల్ఫేర్ ఆఫీసర్ ఎవి సూర్యనారాయణ అన్నారు. గురువారం పోలమూరు హాస్టల్‌లో ఏలూరు, తణుకు సబ్‌డివిజన్ ఆఫీసర్ ఆధ్వర్యంలో లార్వా స్ప్రెడ్ రసాయనాన్ని విద్యార్థులు వినియోగించే గదులు, పరిసరాలు, బాత్‌రూముల్లో పిచికారీ చేశారు. ఈ కార్యక్రమంలో పోలమూరు ప్రాథమిక సబ్ సెంటర్ వైద్య సిబ్బంది ఆర్.వేణుగోపాలస్వామి, ఎఎన్ఎం నాగలక్ష్మి, ఆశ వర్కర్ సత్యవతి, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

మొగల్తూరులో 2కె రన్

ప్రజాశక్తి – మొగల్తూరు

మొగల్తూరులో ఐసిడిఎస్ సిడిపిఒ ఊర్మిల ఆధ్వర్యంలో అంగన్వాడీలు గురువారం 2కె రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టికాహారాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కైలా సుబ్బారావు, తహశీల్దార్ జి.అనితకుమారి, ఎంపిడిఒ ఆర్‌సి.ఆనంద్‌కుమార్, ఎపిఎం సుభాషిని, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎమ్‌డి హసీనా పాల్గొన్నారు.

పాలమూరులో జెడ్‌పి ఛైర్మన్ పర్యటన

ప్రజాశక్తి – పాలకొల్లు రూరల్

పాలమూరులో జెడ్‌పి ఛైర్మన్ కౌవురు శ్రీనివాస్ గురువారం పర్యటించారు. అనంతరం రూ.15 లక్షలతో నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. నాణ్యతలో రాజీ పడకుండా పూర్తి కచ్చితత్వంతో పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. త్వరలోనే మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతామని చెప్పారు. ఆయన వెంట వైసిపి నేత పనకుల చంటి, వీరస్వామి, భుంగా పవన్ ఉన్నారు.

పెరిగిన ధరలతో ఇబ్బందులు

పాలకొల్లు: ప్రజలు పెరిగిన నిత్యావసర వస్తువులు, పప్పుల ధరలతో ఇబ్బందులు పడుతున్నారని ఎంఎల్‌సి అంగర రామ్మోహన్ తెలిపారు. 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో ఆయన ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడుతో కలిసి గురువారం 25వ వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి కుటుంబమూ ఏదో ఒక సమస్యతో బాధపడుతోందని తెలిపారు. జిల్లాలో రోడ్లు అధ్వానంగా ఉండడంతో వాహనదారులు నానాపాట్లు పడుతున్నారన్నారు. ఏదో కారణం చెప్పి రేషన్ కార్డులు తీసేయడం, టిడ్కో గృహాలు పూర్తయినా ఇవ్వక పోవడం వంటి కారణాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో పెచ్చెట్టి బాబు, దుగ్గిన రాము, దుగ్గిన రవి, కవురు ఆంజనేయులు పాల్గొన్నారు.

పాలకొల్లు రూరల్ : ఉల్లంపర్రులో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం శాసనసభ్యులు నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికీ రేషన్ బియ్యం అంటున్నారని, బియ్యం తప్ప మరే ఇతర సరుకులు ఇవ్వడం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోడి విజయభాస్కర్, పాముల రజని, రాయి ప్రసాద్, గ్రామ ప్రెసిడెంట్ పాశర్ల సింహాచలం, రావడ వెంకటేష్ మడ్డు వాసు, మనియాలా రమణ పాల్గొన్నారు.

వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం

ఆచంట : సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఒ వి.వరప్రసాద్ అన్నారు. ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం వల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో కరుగోరుమిల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శనివారం జరిగింది. అనంతరం ఆయన పిహెచ్‌సిని తనిఖీ చేసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని ఎటువంటి అపోహలకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలన్నారు. అనంతరం వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ రాజకుమార్, వల్లూరు పిహెచ్‌సి వైద్యాధికారి వేణుబాబు, సిహెచ్‌ఒ వీరమ్మ, ఎంఎల్‌హెచ్‌పి సాయికుమారి పాల్గొన్నారు.

మొగల్తూరులో అన్నదానం

మొగల్తూరు: దత్తసాయి మందిరంలో గురువారం అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. మొగల్తూరు దత్తసాయి మందిరంలో దత్త శత జయంతోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్న సమారాధన అధిక సంఖ్యలో యాత్రికులు పాల్గొన్నారు.

మావుళ్లమ్మ వార్షిక ఉత్సవాలు ప్రారంభం

భీమవరం రూరల్: మావుళ్లమ్మ వారి 59వ వార్షిక మహోత్సవాలు పందిరి రాట ముహూర్తం గురువారం ఉదయం 11 గంటలకు నిర్వహించారు. ఏటా వార్షికోత్సవంలో భాగంగా జరిగే మావుళ్ళమ్మ జాతర మహోత్సవాలు ఈ ఏడాది కూడా ఘనంగా నిర్వహిస్తున్నట్లు నీరుల్లి, పండ్ల వర్తక సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు ధర్మకర్తలు పాల్గొన్నారు.

డిపార్ట్‌మెంటల్ పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు

9 నుంచి 12 వరకూ నిర్వహణ - ఇన్‌ఛార్జి డిఆర్‌ఒ దాసి రాజు

భీమవరం : ఎపిపిఎస్‌సి నిర్వహించే సర్వీస్ డిపార్ట్‌మెంటల్ పరీక్షల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని ఇన్‌ఛార్జి జిల్లా రెవెన్యూ అధికారి దాసి రాజు అధికారులకు సూచించారు. గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో ఎపిపిఎస్‌సి అధికారులు, పోలీస్, విద్యుత్, వైద్య, పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, లైజన్ అధికారులతో పరీక్షల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిపార్ట్‌మెంటల్ పరీక్షలు ఈనెల తొమ్మిదో తేదీ నుంచి 12 వరకూ ఉదయం, సాయంత్రం రెండు పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ పరీక్షలకు 976 మంది హాజరు కానున్నారని తెలిపారు. పెదతాడేపల్లిలోని శ్రీవాసవి ఇంజినీరింగ్ కళాశాల, తాడేపల్లిగూడెం శశి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ ఇంజినీరింగ్ కళాశాలలో పరీక్షల నిర్వహణకు సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. మొబైల్ ఫోన్లు, కాలిక్యులేటర్లు, ఐప్యాడ్, బ్లూటూత్, పేజర్ లేదా ఇంట్రాక్ట్ ప్రోగ్రామింగ్ చేయగల ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రంలోకి అనుమతి లేదని సూచించారు. మరుగుదొడ్లు, విద్యుత్, తాగునీటి సదుపాయం తదితర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. కంప్యూటర్ పనితీరు ఒకసారి చెక్ చేసుకోవాలన్నారు. మెడికల్ క్యాంపును ఏర్పాటు చేసి మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు అయన సూచించారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్, వాల్యూడ్ ఐడి ప్రూఫ్, వాటర్ బాటిల్, శానిటైజర్, మాస్క్ మాత్రమే అనుమతించాలని తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ శ్రీరంగనాథరాజు

పేదల అభివృద్ధే ధ్యేయం

ఎంఎల్ఎ చెరుకువాడ శ్రీరంగనాథరాజు

ప్రజాశక్తి – పోడూరు

మండలంలోని కవిటంలో గురువారం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ చెరుకువాడ శ్రీరంగనాథరాజు పాల్గొని ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పలు సమస్యలను ఎంఎల్ఎ దృష్టికి తీసుకొచ్చారు. ఆయన మాట్లాడుతూ పేదల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి సిహెచ్.పూర్ణిమ, కర్రి శ్రీనివాసరెడ్డి, పడాల సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

విజిలెన్స్ కమిటీ ఏర్పాటు చేస్తాం

ప్రజాశక్తి – ఆకివీడు

పౌర సరఫరాల శాఖలో రాష్ట్ర, జిల్లా స్థాయిలో విజిలెన్స్ కమిటీ ఏర్పాటు చేస్తామని ఆ శాఖ రాష్ట్ర కమిషనర్ విజయశాంతి తెలిపినట్లు వినియోగదారుల సంఘాల రాష్ట్ర సమాఖ్య ఉపాధ్యక్షులు బొబ్బిలి బంగారయ్య విలేకరులకు తెలిపారు. గురువారం ఆయన విజయవాడలో కమిషనర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. గురువారం సాయంకాలం విలేకరులతో ఆయన మాట్లాడారు. వినియోగదారుల ఉద్యమం రాష్ట్రంలో పూర్తిగా బీటలోకి వెళ్లిపోయిందన్నారు. అధికారుల సహకారం పూర్తిగా లోపించిందన్నారు. ఏ ఉద్యమానికి ఊపిరిని ఇవ్వాలని ఆమెను కోరినట్లు తెలిపారు. మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఆహార సలహా కమిటీ విజిలెన్స్ కమిటీలు ఏర్పాటు చేసి సమావేశాలు సక్రమంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రస్థాయిలో వినియోగదారుల రక్షణ మండలి ఏర్పాటు చేసి వెంటనే సమావేశం నిర్వహించాలని కోరామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర సంఘ కోశాధికారి జి.రామ అప్పారావు పాల్గొన్నారు.

ఘనంగా సుబ్బరాజు పుట్టినరోజు

ప్రజాశక్తి – ఉండి

టిడిపి నేత, వెలివర్రు గ్రామ మాజీ అధ్యక్షులు దండు సుబ్బరాజు పుట్టినరోజు వేడుకలు గురువారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంఎల్ఎ మంతెన రామరాజు మాట్లాడారు. గ్రామంలో పార్టీని బలోపేతం చేయడంలో దండు సుబ్బరాజు పాత్ర ముఖ్యమైందన్నారు. అనంతరం సుబ్బరాజుతో కేక్ కట్ చేయించి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఉండి, ఆకివీడు మండలాల అధ్యక్షులు కమెరక నాగరాజు, మోటుపల్లి రాంప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల నుంచి డబ్బులు వసూలు దారుణం

ప్రజాశక్తి – పెనుమంట్ర

సక్రమంగా విధులు నిర్వర్తిస్తున్న పంచాయతీ కార్యదర్శుల నుంచి ఆడిటర్లు డబ్బులు వసూలు చేయడం దారుణమని ఎంపిపి కర్రి వెంకటనారాయణ రెడ్డి (వాసురెడ్డి) అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ బి.పూర్ణ బాబ్జి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల కాలంలో పంచాయతీ కార్యదర్శుల నుంచి ఆడిటర్లు రూ.30 నుంచి రూ.40, రూ.50 వేల వరకూ వసూలు చేయడం దారుణమన్నారు. పనులు ఎంతవరకూ అయితే అంతవరకూ పనులు చేసి రికార్డుల్లో వ్యత్యాసం లేకుండా చూపించాలన్నారు. నూరు శాతం పూర్తిచేసిన కార్యదర్శులు, సర్పంచులు సొంత డబ్బులు ఖర్చు పెట్టి అభివృద్ధి పనులు చేయించుకుంటే ఆడిట్ పేరుతో డబ్బులు దోచుకుపోవడం దారుణమన్నారు. భట్లమగుటూరులో తాగునీరు ఇబ్బందులు ఉండడంతో ఆర్డబ్ల్యుఎస్ ఎఇ లోకేష్ తీరుపై మండిపడి వెంటనే పనులు పూర్తి చేయాలని, లేనిపక్షంలో ఎంఎల్ఎ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఆదేవిధంగా ఇన్‌ఛార్జి బిసి ఎపిఎం రామకృష్ణ కార్యాలయంలో అందుబాటులో లేకపోవడంతో, పని ఒత్తిడి ఉన్న, నిధులు నిర్వహించడం కష్టంగా ఉన్న సమావేశాన్ని అందజేయాలన్నారు. ఈ సందర్భంలో ఆయా శాఖల అధికారులు ఆ శాఖా పరంగా పథకాల గురించి సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణి, రెండో ఎంపిపి ఈది అనిత, తహశీల్దార్ దండు అశోక్‌వర్మ పాల్గొన్నారు.

వ్యాపారులు సహకరిస్తే సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తాం

ప్రజాశక్తి – ఆచంట

మాట్లాడుతున్న ఎస్ఐ ప్రసాద్

వ్యాపార భద్రత కోసం దుకాణ యజమానులు ముందుకొస్తే సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని ఎస్ఐ బిఎస్‌డిఆర్.ప్రసాద్ అన్నారు. గురువారం ఆచంట వేమవరంలో వ్యాపారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చిన్న చిన్న దొంగతనాలు జరుగుతున్నాయని, వాటిని అరికట్టేందుకు ప్రజలు సహకరించాలని తెలిపారు. బోరు మోటార్లు, ఐరన్ పైపులు, మోటార్ సైకిళ్లు ఎక్కువగా దొంగతనం జరుగుతున్నాయన్నారు. వాటిని అరికట్టేందుకు వ్యాపారులు సహకరిస్తే సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా ఇంటికి తాళం వేసి ఇతర ప్రదేశాలకు వెళ్తే పోలీస్ స్టేషన్లో సమాచారం ఇస్తే ఆ ఇంటికి భద్రత కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

వ్యకాస మహాసభకు తరలిన నాయకులు

ప్రజాశక్తి – యలమంచిలి

మహాసభకు వెళ్తున్న నేతలు

ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో జరుగుతున్న వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభకు మండలం నుంచి సంఘం జిల్లా అధ్యక్షుడు బాతిరెడ్డి జార్జి ఆధ్వర్యంలో గురువారం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా జార్జి మాట్లాడుతూ ఈ నెల 8, 9, 10 తేదీల్లో జరిగే మహాసభలో ముఖ్యంగా కార్మికులు, కర్షకులకు ప్రభుత్వాలు చేస్తున్న మోసాలు, కార్మికులు సాధించుకోవాల్సిన హక్కులపై చర్చించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు యడ్ల మోహనరావు, ఏడుకొండలు, ఇజ్రాయేలు, అంబటి రాంబాబు, రామచంద్రరావు పాల్గొన్నారు.

వృద్ధులను ఆదుకోవాలి

ప్రజాశక్తి – ఉండి

ఎటువంటి ఆసరా లేని వృద్ధులను ఆదరించాలని విశ్రాంత జవాన్, కలిసిపూడి – అర్తమూరు ఉమ్మడి గ్రామాల ఎంపిటిసి దంగేటి రామలింగేశ్వరరావు పిలుపునిచ్చారు. గురువారం అర్తమూరులో ఇబ్బందులు పడుతున్న వృద్ధ దంపతులకు నెలకు సరిపడా నిత్యావసర సరుకులు, బియ్యం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధ దంపతులకు భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రతి ఒక్కరూ మానవత దృక్పథంతో ఆలోచించి వృద్ధులను ఆదుకోవాలని కోరారు.

పంచాయతీ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి – మొగల్తూరు

పంచాయతీ అభివృద్ధికి సిబ్బంది కృషి చేయాలని ఎంపిడిఒ ఆర్‌సి ఆనంద్‌కుమార్ సూచించారు. గురువారం మొగల్తూరు మండల పరిషత్ కార్యాలయంలో జిపి, డిపి మండల స్థాయి శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. అన్ని గ్రామ పంచాయతీలూ సుస్థిరాభివృద్ధి సాధించే దిశగా ప్రభుత్వం ఈ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసిందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు హాజరై మాట్లాడారు. ఇఒపిఆర్‌డి ఎం.నవీన్‌కిరణ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో పరిశుభ్రత కోసం ప్రభుత్వం అధిక ప్రాధాన్యతిస్తోందని తెలిపారు. ఎంఒటి కెఐఎన్ రాజు, టిఒటి గా బూసి రాజు శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కైలా సుబ్బారావు, సర్పంచులు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

లయన్స్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి – ఆకివీడు

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని నగర పంచాయతీ 10వ వార్డు కౌన్సిలర్ నేరెళ్ల ప్రసన్న అన్నారు. స్థానిక శిరిడీ సాయిబాబా దేవాలయ ప్రాంగణంలో లయన్స్ క్లబ్, ఏలూరు ఆశ్రం ఆసుపత్రి సంయుక్త సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని నేరెళ్ల ప్రసన్న ప్రారంభించి మాట్లాడారు. ఈ శిబిరంలో గుండె, నరాలు, ఎముకలు, చెవి, ముక్కు, గొంతు, మూత్ర సంబంధిత సమస్యలకు వైద్యులు పరీక్షలు నిర్వహించారు. సుమారు 200 మందికి ఈ శిబిరంలో పరీక్షలు నిర్వహించినట్లు క్లబ్ కార్యదర్శి నెల్లి సతీష్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పి.మురళీకృష్ణంరాజు, కోశాధికారి నేరెళ్ల విజయ్, గుర్రం శ్రీనివాసరావు, ఆర్.సూర్యనారాయణ రాజు, ఆదర్శ అలయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎండి అహ్మద్ పాల్గొన్నారు. అలాగే లయన్స్ సేవా కార్యక్రమాల్లో భాగంగా క్లబ్ సహకారంతో స్థానిక హోప్ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన శిబిరం నిర్వహించారు. తల సేమియా వ్యాధిగ్రస్తులకు ఉచితంగా రక్తం అందించే కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శివ, ప్రభాకర్ తెలిపారు. ఈ శిబిరంలో పలువురు యువకులు రక్తదానం చేశారు.

విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్న ఐసిడిఎస్ సూపర్‌వైజర్

మానసికోల్లాసానికి క్రీడలు దోహదం

ప్రజాశక్తి – పెనుమంట్ర

మానసికోల్లాసానికి క్రీడలు దోహదపడతాయని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎన్.కాంతకుమారి అన్నారు. గురువారం పెనుమంట్ర ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని కె.ఇల్లింద్రపర్రు హైస్కూల్‌లో కిశోర బాలికలతో సూపర్‌వైజర్ ఆధ్వర్యంలో బాలికలకు ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడారు. శారీరక, మానసిక అభివృద్ధి, బాల్య వివాహాల రద్దు చేయడం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్‌ఎం పి.భరణికుమార్, అంగన్వాడీ కార్యకర్తలు కె.చిన్న ముసలమ్మ, వైఎన్.రమాదేవి, ఎ.దైవకృప, నవదుర్గ పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆటలపోటీలు

ప్రజాశక్తి – పెనుమంట్ర

ఆటల పోటీల వల్ల పిల్లలకు మానసిక దృఢత్వం పెరుగుతుందని పెనుమంట్ర ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వెంకటలక్ష్మి అన్నారు. పెనుమంట్ర పెద్ద చెరువుగట్టు వద్ద అంగన్వాడీ కేంద్రంలో గురువారం చైల్డ్ డెవలప్మెంట్ అసెస్మెంట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఎడ్యుకేషన్ ఫౌండేషన్ సూపర్ ట్రైనర్ బి.స్వాతి పిల్లలకు ఆటలు, పద్యాల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ పోటీల్లో పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ మంగయమ్మ, ఆయా పాల్గొన్నారు.

ధాన్యం తూకాల్లో వ్యత్యాసాలు తగదు

ప్రజాశక్తి – పెనుమంట్ర

ధాన్యం తూకాల్లో వ్యత్యాసాలు సరికాదని కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు కె.సుబ్బరాజు తెలిపారు. వెలగలేరు సమీపంలో ఓ కౌలు రైతు ధాన్యం పట్టుబడిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పట్టుబడి 41 కేజీ 100 గ్రాములు పట్టడంతో సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లామని, సంబంధిత ఆర్‌బికె సిబ్బంది వచ్చి తూనికలు తేడాలు గమనించి, 40 కేజీల 800 గ్రాములు తూనికులు చేయాలని ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.విజయకుమార్ పాల్గొన్నారు.

నేడు ఆగర్తిపాలెంలో గడపగడపకూ మన ప్రభుత్వం

ప్రజాశక్తి – పాలకొల్లు రూరల్

ఈ నెల 9వ తేదీ శుక్రవారం ఆగర్తిపాలెంలో 104వ రోజు గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జెడ్‌పి ఛైర్మన్ కార్యాలయం వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు

చోరీ కేసులో ముగ్గురు అరెస్టు

రూ.13 లక్షల విలువైన బంగారం, వెండి స్వాధీనం

ప్రజాశక్తి – తాడేపల్లిగూడెం

చోరీ కేసులో ముగ్గురిని అరెస్టు చేసి వారి నుండి రూ.13 లక్షల విలువైన బంగారం, వెండి స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్‌పి రవిప్రకాష్ తెలిపారు. గురువారం పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. తాడేపల్లిగూడేనికి చెందిన సుంకర ఆనంద్ అనిల్ కుమార్ ఏలూరు రోడ్డులో తన ఇంట్లో నవంబర్ 21న దొంగతనం జరిగిందని ఫిర్యాదు చేశాడని తెలిపారు. ఈ కేసును డిఎస్‌పి బి.శ్రీనాథ్ పర్యవేక్షణలో పట్టణ సిఐ వి.నాగరాజు, ఎస్‌ఐలు బి.రాజు, జిజె.ప్రసాద్ దర్యాప్తు చేశారని తెలిపారు. అరెస్టు చేసిన ముగ్గురిలో మొదటి నిందితుడు అనకాపల్లి జిల్లా రాజానగరం కాలనీ నక్కలపల్లి గ్రామానికి చెందిన కందికొండ కృష్ణ (40), రెండో నిందితుడు తాడేపల్లిగూడెం పట్టణం వార్పు రోడ్డుకు చెందిన బంటుమిల్లి సాయిబాబా (27), మూడో నిందితుడు తాడేపల్లిగూడెం పట్టణ నరసింహారావు పేటకు చెందిన చల్లా వెంకటస్వామి అని తెలిపారు. నిందితులను అరెస్టు చేసి వారి నుండి 234 గ్రాముల బంగారం, వెయ్యి గ్రాములు వెండి స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ సమావేశంలో డిఎస్‌పి బి.శ్రీనాథ్, సిఐ వి.నాగరాజు, మూర్తి, ఎస్‌ఐలు పాల్గొన్నారు. ఈ కేసులో ప్రతిభ కనబర్చిన డిఎస్‌పి బి.శ్రీనాథ్, ఎస్‌ఐలు బి.రాజు, జిజె ప్రసాద్‌కు ఎస్‌పి ప్రశంసా పత్రాలు అందజేశారు.

ఆపన్నులకు కొవ్వలి ఫౌండేషన్ చేయూత

ప్రజాశక్తి – నరసాపురం

వికలాంగులకు ట్రై సైకిళ్లు అందజేస్తున్న కొవ్వలి ఫౌండేషన్ ఛైర్మన్

ఆపదలో ఉన్నవారికి అండగా కొవ్వలి ఫౌండేషన్ ఉందని ఫౌండేషన్ ఛైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు అన్నారు. పట్టణంలోని ఏడో వార్డులోని రామ్మోహన్ నాయుడు నివాసంలో పట్టణానికి చెందిన పరసా రామారావుకు మూడు చక్రాల వాహనం, సిర్రా నీలిమ, గుంటూరు వెంకట చంద్రరావుకు వీల్‌ఛైర్, బోనం దుర్గాప్రసాద్‌కు రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు, బియ్యం కొవ్వలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఛైర్మన్ రామ్మోహన్నాయుడు, వైస్ ప్రెసిడెంట్ నిమ్మకాయల నీలిమ, ప్రభుత్వ పాటశాల ప్రధానోపాధ్యాయులు ఖండవల్లి బాల కుమారి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామ్మోహన్నాయుడు మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం తన సంపాదనలో కొంత మొత్తాన్ని ఇటువంటి సేవా కార్యక్రమాలకు వినియోగించడం ఎంతో సంతృప్తినిస్తోందన్నారు. ఇటీవల అరుదైన వ్యాధితో బాధపడిన చిన్నారి అక్షయ వైద్య ఖర్చుల నిమిత్తం రూ.4 లక్షల ఆర్థిక సాయం అందించామని తెలిపారు. సుమారు 100 మంది వికలాంగులకు కృత్రిమ కాళ్లు అందించామన్నారు. భవిష్యత్తులో కొవ్వలి ఫౌండేషన్ ద్వారా సామాజికంగా, ఆధ్యాత్మికంగా మర్ని సేవలందిస్తామన్నారు. కొవ్వలి ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ నీలిమ మాట్లాడుతూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంకు భాస్కర నాయుడు, నంద్యాల బాబులు, మౌలాలి, కొవ్వలి ఫౌండేషన్ వాలంటీర్లు నిమ్మకాయల బాబ్జీ, పంజా పంజా దినేష్, మంచిగంటి బాబా, పూసల అవినాష్ పాల్గొన్నారు.

ప్రకటన

మహారాజశ్రీ 2వ అదనపు డిస్ట్రిక్ట్ మునిసిఫ్ వారి కోర్టులో తాడేపల్లిగూడెం

ఓ.ఎస్.నెం. 195/2019

కూశంపూడి చంద్రశేఖర వర్మ ...వాది

మరియు

ఉండవల్లి వీర్రాజు ...ప్రతివాది

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన ఉండవల్లి వీర్రాజు, తండ్రి: లక్ష్మణరావు, వ్యవసాయం, డో.నెం. 13-2/1, పాతబొబ్బిలి జంక్షన్, రైల్వే గేటు దగ్గర, గుడివలస, బొబ్బిలి అను వారికి ఎన్నిసార్లు దావా సమన్లు పంపిననూ బుద్ధిపూర్వకంగా పుచ్చుకొనకుండా కాలయాపన చేయుచున్నందున ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా పై నెంబరులో వాది గారు మీపై దావా వేసినందున **ది.13-12-2022వ తేదీ ఉదయం గం॥ 10:30 ని॥ల లగాయితు పై కోర్టులో స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని ఆక్షేపణలు ఉన్నచో తెలియజేయ గోరుచున్నాము.** లేనిచో మీ పై పరోక్షమున తీర్పు చెప్పబడును.

తాడేపల్లిగూడెం, 07-12-22.
యం.వి.ఆర్.కృష్ణ మోహన్
అడ్వకేట్, తాడేపల్లిగూడెం.

In The Court Of The Senior Civil Judge :: Bhimavaram

H.M.O.P.No. 77/2022

Petitioner: Dasari Jyothi

Respondent: Dasari Ramu, S/o. Apparao, C/o. Korada Surya Rao, Bhogam Vari Street, Near Sri Vinayaka Guri, 25th Ward, Velpuru Road, Tanuku, W.G.Dt.

పై నెంబరు హెచ్.ఎం.ఓ.పి.లో రెస్పాండెంటుకు నోటీసులు అనేక పర్యాయములు శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను పంపించిననూ సదరు రెస్పాండెంటు ఉద్దేశ్యపూర్వకంగా అందుకొని యుండుటలేదు. కాబట్టి సదరు రెస్పాండెంటు నోటీసు అమలు నిమిత్తం **ది.29-12-2022వ తేదీకి వాయిదా అయివున్నది. సదరు తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు సదరు రెస్పాండెంటు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలియ జేసుకొనవలెను.** లేని ఎడల మీపై పరోక్షమందు తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

భీమవరం, 05-12-22.
సంధి మాణిక్యాలరావు
అడ్వకేట్, ఆకివీడు.

IN THE COURT OF THE 8th ADDITIONAL DISTRICT JUDGE, ELURU

E.P.NO.1/2016
IN
O.S.NO. 111/2012

Between:
Atluri Venkata Ratnakara Rao ...*DHR*
Vs
Pasupuleti Baby Ashalatha ...*J.D.R*

NOTICE

J.D.R.:
Pasupuleti Baby Asha Latha, D/o Rajendra Prasad, D.No.6-280, Venkatapuram Grama Panchayat, Eluru EJCJ.

Whereas the DHR filed Execution Application against the JDR for recovery of the Decree in O.S.No.111/2012 for sale of schedule property. The Honurable court order notice under order 21 Rule 54 C.P.C.

Whereas the notice addressed to the JDR in the above EP could not be served as last known address and the summons could not be served;

Whereas the Honorable court ordered notice of the JDR in the above named JDR by substituted service by way of publication;

You, are hereby called upon to appear in person before this Honourable court Eluru **on 22-12-2022 at 10.30 A.M.** and state your objections if any. Lest the petition will be decided exparte.

(As per orders)

DEVULAPALLISREE RAM
DEVULAPALLI KRISHNA SASTRY
Eluru Advocates
Dt.05-12-2022 Eluru

IN THE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE :: ELURU

E.P.NO. 67/2020
In O.S.No. 129/2014

Between:
Rompicherla Maruthi Narasimham ***...Decree Holder***
Vs
Krovvidi Ramamohanarao (died) & others. ***...Judgement Debtors***

SALE PUBLICATION

WHEREAS the DHR obtained mortgage decree against the JDRS above named and brought the below mentioned schedule mortgaged property i.e. hypotheca to sale in the above execution proceedings:

WHEREAS the Honourable Additional Senior Civil Judge, Eluru fixed the date i.e. **30-12-2022** for sale of the schedule property by public auction in the court, by ordering publication of the sale for notice to the intending bidders in order to participate in the auction:

TAKE NOTICE that the persons who intend to participate in the auction for purchase of the schedule mentioned property can appear before the **Honourable Court on 30-12-2022 at 10.30 A.M.** onwards and participate in the auction.

SCHEDULE

Wooden rafters Daba Building site bearing D.No.22B-3-8/1 and way site (comprising in two items) of a total extent of 125 Sq.yards situated in T.S.No. 1105 of 14th Block of Municipal E Ward, Eluru Municipal Corporation, Eluru, Eluru Sub-Registry.

1st Item: Daba Building site in an extent of 80-5-0 Sq.yards bounded by:
East: House and site of Sri. M.S.Rama chandrarao.
South: Way described in 2nd Item below.
West: Property of Smt. Tetali Padmavathi.
North: Site belonging to Railways.
2nd Item: Way site of an extent of 44-5-0 Sq. yards.
East: Property of Sri. M.S.Ramachandrarao.
South: Road.
West: Property of Sri. Susarla Suryanarayana.
North: Ist Item.

Within the said boundaries the property consisting in two items referred to above with all water, sanitary and electrical fittings.

DHR Value : Rs.15,00,000/-
JDRS Value: Not quoted
Amin Test Value : Rs. 90,00,000/-
Market value
As per regn. Dept : Rs. 58,45,925/-

DEVULAPALLI SREERAM
D.KRISHNA SASTRY
Eluru, 30-11-22. Advocates, Eluru.